www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 9 మార్చి 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



కర్రసాముతో మహిళలకు స్వీయ రక్షణ



బహుమతులు అందజేస్తున్న సిఐ

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మహిళల స్వీయ రక్షణ కోసం కర్ర సాము దోహదపడుతుందని రావులపాలెం సిఐ నిరంజన్ కుమార్ అన్నారు. ర్యాలి గ్రామంలో శ్యామ్ జాదూ గర్ మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో బాలికలకు నిర్వహించిన జిల్లా స్థాయి కర్ర సాము పోటీలు రెండవ రోజు ముగింపు సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం సిఐ మాట్లాడుతూ మహిళలపై దాడులు అరికట్టడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని దానికి అందరి సహకారం

ప్రారంభానికి నోచుకోని క్రీడా వికాస భవనం

క్రీడాకారుల ఎదురుచూపు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం నియోజకవర్గంలో క్రీడలను ప్రోత్సహిస్తూ 2018 లో రూ.రెండు కోట్లతో వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం నిర్మించారు అయితే నిర్మాణం పూర్తయినా ఇది ప్రారంభానికి నోచుకోలేదు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రపురం నియోజకవర్గం లోని ద్రాక్షారామ లో గల పశువుల సంతలో ఖాళీ స్థలం ఉండడంతో అప్పటి ఎంఎల్ఎ తోట త్రిమూర్తులు సహకారంతో రూ.2కోట్లతో వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రాన్ని నిర్మించారు. రెండేళ్లపాటు నిర్మాణకోసాగిన పూర్తయిన ఈ భవనాన్ని రహదారి భవనాల శాఖ ఆధ్వర్యంలో నిర్మించారు. అయితే గత మూడేళ్లుగా నిర్మాణం పూర్తి చేసుకున్న ఈ భవనం ఎప్పటికీ నోచుకోలేదు దీంతో రూ.2 కోట్లతో నిర్మించిన ఈ భవనం ఉపయోగం లోనికి రాలేదు. గత ఏడాది దీనిని ప్రారంభిస్తారని అనుకున్న అనివార్య కారణాలతో అది కూడా వాయిదా పడింది. ఉపయోగం లేని ఈ భవనం ఇప్పటికే పలుచోట్ల పాడవడం మొదలైంది. ఈ భవనం చుట్టూ కనీసం ప్రహరి కూడా లేకపోవడంతో బయట వ్యక్తులు లారీలు పార్కింగ్ గా దీనిని ఉపయోగించుకుంటున్నారు. దీన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకోకపోతే రూ.2 కోట్లు బూడిదలో పోసిన పన్నీరు చందంగా తయారయ్యే అవకాశం ఉందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు పలు క్రీడలు నేర్చుకునేందుకు క్రీడాకారులకు ఉపయోగపడవలసిన ఈ భవనం నిర్లక్ష్యానికి గురవడంతో పాటు అసలు ఎప్పుడు ప్రారంభమవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది ఎప్పటికైనా నాయకులు స్పందించి ఈ క్రీడా భవనాన్ని ప్రారంభించాలని తద్వారా క్రీడాకారులను ప్రోత్సహించాలని ద్రాక్షారామ పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్ అండ్బి డిఇ వెంకటేశ్వరరావు వివరణ కోరగా ఆర్అండ్బి ఆధ్వర్యంలో రూ.2 కోట్లతో ఈ భవనాన్ని నిర్మించామని, నిర్మాణం పూర్తయిన తర్వాత స్పోర్ట్స్ అథారిటీ కాకినాడ వారికి ఈ భవనాన్ని అప్పగించామన్నారు. దీని నిర్వహణ పరిరక్షణ వారి ఆధ్వర్యంలోనే ఉంటుందన్నారు. ప్రారంభం ఆలస్యం కావడం తన పరిధిలో లేని విషయం అని తెలిపారు.



రూ.2కోట్లతో నిర్మించిన వైఎస్ఆర్ క్రీడా భవనం



ప్రహరీ లేని ఖాళీ స్థలం

లాకుల మరమ్మతులకు నిధుల మంజూరు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లాలో వివిధ కాలువలపై ఉన్న 11 లాకుల మరమ్మతుల కోసం రూ.50 లక్షలు కేటాయించామని కలెక్టర్ హిమాన్షు శుక్లా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వారబంది పద్ధతి అమలు ద్వారా సాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ కాలువల మీద ఉండే షట్టర్ గేట్లకు గతం లో ఏ విధమైన రిపేర్లు చేయకపోవడంతో మరమ్మతులకు గురై సాగునీరు సక్రమంగా సరఫరా కాని పరిస్థితులు నెలకొన్నాయి. వీటిలో అల్లవరం మండలం కొమరగిరిపట్నం వద్ద మొదటి దశలో ఉప్పు నీటిని పంట కాలువలోనికి రాకుండా అడ్డుకు అవసరమైన ట్రైడల్ రెగ్యులేటర్ డామేజ్ షట్టర్లు తొలగించి నూతన షట్టర్లు ఏర్పాటు చేయుట కొరకు రూ.5 లక్షలు, రెండో దశలో రూ.4.99 లక్షలు, రాజోలు పరిధిలోని డామేజ్ గేట్లు తొలగించి నూతన గేట్లు ఏర్పాటుకు రూ.3.75 లక్షలు, రావులపాలెం మండలం పొడగట్లపల్లి వద్ద డామేజ్ షట్టర్లు స్థానం లో కొత్త షట్టర్ గేట్లు ఏర్పాటుకు రూ.4.95 లక్షలు, ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి వద్ద డామేజ్ షట్టర్లు తొలగించి నూతన షట్టర్లు ఏర్పాటుకు రూ.5 లక్షలు, అయినా పురం -వాడపర్రు ఛానల్ లాకు షట్టర్ల మార్పుకు రూ. ఐదు లక్షలు, కొత్తపేట మండలం పలివెల లాకు వద్ద రిపేర్ల కొరకు రూ.6.50 లక్షలు, ముక్తేశ్వరం స్లెక్షాలులో షట్టర్ల ఏర్పాటు కొరకు రూ.5 లక్షలు, చింతలూరు - అన్నంపల్లి లాక్ షట్టర్ల రిపేర్లకు రూ.5 లక్షలు, కొత్తపేట సెక్షన్లో లాకుల రిపేర్ల కొరకు మరో రూ.5 లక్షలు, వెరసి 11 లాకు షట్టర్ల రిపేర్లకు సుమారు రూ.50 లక్షలు కేటాయించామన్నారు. వారబంది విధానం ద్వారా సాగునీరు సరఫరా చేయాలంటే ఈ కాలువలపై ఉన్న లాకులకు మరమ్మతులు అవసరమని భావించి ఈ మేరకు నిధులు తక్షణమే కేటాయించామని కలెక్టర్ తెలిపారు. మరమ్మతు పనులను 3 రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించి వారాబంది వంతుల వారీగా రైతులకు పకడ్బందీగా సాగునీరు సరఫరా చేస్తామన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

పోలీస్ మాక్ టెస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-అమలాపురం

ఎంపవరెమెంట్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమలాపురం ఎస్కెబిఆర్ కళాశాల మైదానంలో జరిగిన పోలీస్ మాక్ టెస్ట్ను విజయవాడ ఎసిపి మోకా సత్తిబాబు జెండా ఊపిప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులను ఉద్యోగార్ధులుగా తీర్చిదిద్దుటమే ఎంపవర్మెంట్ చారిటబుల్ ట్రస్ట్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులు కష్టపడి స్వయంకృషితో ఉద్యోగాలు సాధించాలని సూచించారు. ఈవెంట్స్ లో వెనకబడినప్పటికీ నిరాశ చెందవద్దని వాటిని సాధించడానికి కఠోరమైన శ్రమ అవసరమని ఉద్యోగులకు సూచించారు. ఇప్పటికే కొంతమంది విద్యార్థులను కోచింగ్ నిమిత్తం గుంటూరు పంపించామని, మరి కొంతమంది శ్యామ్ ఇన్స్టిట్యూట్లో కోచింగ్ తీసుకున్నారని తెలియజేశారు. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న 150 మంది విద్యార్థులకు ఫిజికల్ డైరెక్టర్స్ ముంగండరమేష్, కామన గుణేశ్వరరావు, కుంచే వెంకటేశ్వరరావు, జల్లి లక్ష్మణ్, శాంతిరాజు, సిహెచ్ సత్యానందం ఈవెంట్స్ నిర్వహించారు.



కార్యక్రమం ప్రారంభిస్తున్న సత్తిబాబు

కార్యక్రమంలో ఎపి ఎస్సి వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగారు రాజు, గడ్డం ప్రదీప్, తాడికోన సర్పంచ్ సూర్య వెంకట నాగమణి, దాసరి సత్తిబాబు, గూటం సాయి, మాకే సిద్దు, బూల విజయబాబు, కాట్రు మహేష్, పరమట నాని, గుండ్రు సత్యనారాయణ, తాడిశేఖర్, బీర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న క్రాంతి భారతి కళాశాల ఇంటర్ విద్యార్థులు

ఉత్సాహంగా 'ఫెస్ట్'

ప్రజాశక్తి-కొత్తపేట

క్రాంతి భారతి జూనియర్ కళాశాల్లో బుధవారం ఇంటర్ ద్వితీయ సంవత్సవరం విద్యార్థులు ఫస్ట్ ఇయర్ విద్యార్థులతో కలిసిఉత్సాహంగా ఫెస్ట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ టి.దొరబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఎదుర్కొనే విషయాలను విధి విధానాలను వివరిస్తూ ఒత్తిడి లేని విద్యను అభ్యసించాలని విద్యార్థులు ఏమాత్రం ఒత్తిడికిలోను కాకుండా పరీక్షలలో ఉత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి కార్యక్రమంలో అధ్యాపకులు ఎం. వీరాస్వామి, బి.రమాదేవి, జి.లోహి, బివిఆర్.ప్రసాద్, ధనరాజు, గౌరీ, దేవి శిరీష విద్యార్థులు పాల్గొన్నారు.

ఒరిగిన విద్యుత్ స్తంభాలు

ఆందోళన చెందుతున్న ప్రజలు
మరమ్మతులు చేపట్టిన అధికారులు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట - బోడసకుర్రు ఆర్ అండ్ బి రహదారి విస్తరణలో భాగంగా కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాలు మంగయ ఒరిగిపోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రహదారి విస్తరణ లో భాగంగా అడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాలు తొలగించి విద్యుత్ శాఖ కొత్త లైన్ వేశారు. విద్యుత్ శాఖ నిర్వాహకంతో సమీపంలో కొబ్బరి తోటకు నీరు తడులు పెడుతుండగా వాకలగరువు - గున్నేపల్లి రహదారి లో వరుసగా విద్యుత్ స్థంబాలు వరిగిపోవడంతో ప్రజలు ఆందోళనకు గురైయ్యారు. ఇప్పుడే ఇలా ఉంటే భారీ వర్షాలు సమయంలో ఇంకా ముప్పు పొంచి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో విద్యుత్ పోల్ ఏర్పాటు చేయాలంటే సిమెంట్ కాంక్రీట్ తో పూడ్చేవారు. ప్రస్తుతం మట్టితో పూడ్చు తుండటంతో అవి ఒరిగిపోతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. విద్యుత్ శాఖ అధికారులు సంఘటన స్థలానికి వచ్చి ఒరిగిన విద్యుత్ స్థంబాలు పరిశీలించి స్థంబాలను నిలబెట్టి మరమ్మతులు చేపట్టారు.



మరమ్మతులు చేయిస్తున్న అధికారులు



బహుకరిస్తున్న సత్యనారాయణ దంపతులు

వెండి కిరీటం బహూకరణ

ప్రజాశక్తి -మామిడికుదురు

పెదపట్నం లంక మహాలక్ష్మి అమ్మవారికి రూ.1లక్షా యాభై వేలతో వెండి కిరీటంను కొమ్ముల సత్యనారాయణ, గౌరీ చందు దంపతులు ప్రత్యేక పూజలు చేసి సమర్పించారు. వెండి కిరీటం బహుకరణ దాత దంపతులకు ఆలయ పర్యవేక్షకులు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షునికి సత్కారం

ప్రజాశక్తి - మామిడికుదురు

గోగన్నమఠం శివారు ముత్యాలపాలెం ట్రినిటి చర్చి నందు బుధవారం సిహెచ్ స్టీవెన్ అధ్యక్షతన పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు కనపాల బాబూరావును సత్కరించారు.

కార్టూ'నిజం'



పనైపోయిందని.. ఎక్కడో పారేశారంట యువరానర్..!!

ఘనంగా మహిళా దినోత్సవం



కామనగరువులో మహిళా దినోత్సవం నిర్వహిస్తున్న సర్పంచ్ తదితరులు



రామచంద్రపురం రాజరత్న కళాశాల్లో మహిళా దినోత్సవం



మొగల్లమూరులో జరిగిన వేడుకల్లో మహిళలతో ఎంపీ అనురాధ

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు.

అమలాపురం అల్లవరం మండలం మొగల్లమూరులోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అమలాపురం ఎంపీ చింతా అనురాధ మహిళా ప్రజా ప్రతినిధులు మహిళా నాయకులతో కలిసి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో హితకారిణి సమాజం చైర్మన్ కాశీ బాలముని కుమారి, జెడ్పిటిసి సభ్యుడు కొనుకు గౌతమి, వైస్ ఎంపిపి వడ్డీ గంగ తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం** మహిళలు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాలలో స్వావలంబన సాధిం చాలని జిల్లా గ్రామీణ అభి వృద్ధి సంస్థ పథక సంచాలకులు వి శివ శంకర ప్రసాద్ తెలిపారు. ఎయిమ్స్ కళాశాల సమావేశ మందిరం నందు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా సమాఖ్య సంయుక్తంగా డ్వాక్రా మహిళలతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అమలాపురం యు టి ఎఫ్ హోంలో జిల్లా మహిళ సదస్సులో మహిళా ఉపాధ్యాయులను ఉద్దేశించి డి ఇఒ కమల కుమారి మాట్లాడారు. మహిళా ఉపాధ్యాయులు శిరోమణి, సరస్వతి , లత సీతాదేవి,ఉపాధ్యాయులు రాఘవులు,వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.**మండపేట** స్థానిక నాళం చిన భీమయ్య అన్నదాన సత్రంలో వైశ్య లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్, అమ్మ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా రక్తదాన శిబిరాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి, అసోసియేషన్ అధ్యక్షురాలు వానరాశి శ్రీదేవి, అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇమిడిశెట్టి నాగభూషణం తదితరులు ప్రారంభించారు. తాపేశ్వరం శ్రీచైతన్య స్కూల్లో అంతర్జాతీయ మహిళాదినోత్సవాన్ని స్కూల్ ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. **అమలాపురం రూరల్** కామనగరువు గ్రామపంచాయతి కార్యాలయం వద్ద సర్పంచ్ నక్కా అరుణ కుమారి అధ్యక్షతన మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో మహిళలు సాధించే విజయాలను కొనియాడారు. అనంతరం సర్పంచ్ అరుణ కుమారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాజులపూడి భాస్కరరావు,వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరావు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ఆరోగ్య సిబ్బంది,అంగన్వాడీ టీచర్ లు, డ్వాక్రా గ్రూప్ మహిళలు తదితరులు పాల్గొన్నారు. రాజమహేంద్రవరం ఎన్జిహోమ్లో ఇటీవల జరిగిన కార్యక్రమంలో ఎస్ వి డిగ్రీ కళాశాల తెలుగు ఉపాధ్యాయుడు శాంసన్ కుమార్తె కావ్యను సత్కరించినట్లు కళాశాల కరస్పాండెంట్ కె.నరసింహ రావు తెలిపారు. రెడ్డిపల్లి గ్రామంలో హ్యూమన్ రైట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రాయుడు శ్రీరామ చంద్రమూర్తి, ఆంధ్రసేవ రత్న కరాటం ప్రవీణ్ ఆధ్వర్యంలో సర్పంచ్ కరాటం ప్రసన్నకు విశిష్ట సేవలు అందిస్తున్న సందర్భంగా సన్మానించారు. బట్నవెల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు పశ్చిమాల వసంత కుమార్ మాట్లాడారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు జివి.కృప, పలువురు సంఘ నాయకులు ప్రసంగించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు తిరు కోటి వెంకటలక్ష్మి దుర్గ, నాగమణి, సత్యనారాయణ, కనకదుర్గ, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. **కాట్రేనికోన** యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కాట్రేనికోన మండల వనరుల కేంద్రంలో మహిళా ఉపాధ్యాయులను సత్కరించారు కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు జి.పెద్దిరాజు, అబ్దుల్ సత్తార్, సూర్యం తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **అంబాజీపేట** మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాన శాస్త్రవేత్త డా.బి.శ్రీనివాసులు అధ్యక్షతన వివిద విభాగాలలో విధులను నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులు సేవలకు గుర్తింపుగా జ్ఞాపికలు అందజేశారు. **ఐ.పోలవరం** టి.కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సిహెచ్సి ఆస్పత్రిలో జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఎం పి పి మోర్త రాణి మిరియం జ్యోతి సమక్షంలో మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మురముళ్ళ గ్రామ పంచాయతీ పరిధిలో ప్రపంచ మహిళ దినోత్సవం సందర్భంగా విశ్వ జన కళామండలి జిల్లా అధ్యక్షుడు వడ్డి ఏడు కొండలు సమక్షంలో రేవు శ్రీను ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు వడ్డి నాగే శ్వరరావు అధ్యక్షతన జరిగింది. **కపిలేశ్వరపురం** కపిలేశ్వరపురం సచి వాలయం టు ఆవరణలో శ్రమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళాదినోత్సవం నిర్వహించారు.**ఆత్రేయపురం** మహిళా దినోత్సవం సందర్భంగా ఆత్రేయపురం పిహెచ్సిలో పనిచేస్తున్న వైద్యులు, స్టాఫ్ నర్స్, మహిళ సిబ్బందిని వాసవి క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు **ఉప్పలగుప్తం** గొల్లవిల్లి సర్పంచ్ జొన్నాడ శ్రీధర్గ ను పంచాయతీ కార్యాలయంలో దుశ్శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. **రామచంద్రపురం** రాజరత్న కిట్స్ కళాశాల్లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి. వైస్ చైర్మన్. కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు స్థానిక ఎస్సి బాలికల కళాశాల వసతి గహంలో-ప్రగతి శీల మహిళ సంఘం ఆధ్వర్యంలో శ్రామిక మహిళ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. **మామిడికుదురు** అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో మహిళా దినోత్సవం నిర్వహించారు.



కాట్రేనికోన మండల వనరుల కేంద్రంలో టీచర్లకు సత్కారం



బట్నవెల్లి గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో సమావేశం



మండపేటలో రక్తదాన శిబిరం



పెదపళ్లలో పశువైద్య శిబిరం

300 పశువులకు గాలికుంటు టీకాలు

ప్రజాశక్తి - ఆలమూరు

మండల పరిధిలోని పెదపళ్ళలో సర్పంచ్ ఏడిద సత్యశ్రీ మెహర్ ప్రసాద్, సొసైటీ ఛైర్ పర్సన్ నెక్కంటి వెంకట్రాయుడు, వైసిపి గ్రామ అధ్యక్షుడు గొడవర్తి వెంకటేష్ బుధవారం పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యాధికారి సుభాష్ చంద్ర ఆధ్వర్యంలో 300 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశు వైద్యాధికారి సుభాష్ చంద్ర మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వంటి సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ప్రభుత్వమే ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు పంపిణీ చేస్తోందన్నారు. దీనిలో భాగంగానే మండల పరిధిలో పశువుల అన్నింటికి కూడా ఈ గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో గొడవర్తి రుద్రయ్య చౌదరి, గొడవర్తి నాగయ్య, గ్రామ వెటర్నరీ పశు వైద్యులు ప్రకాష్, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సరుకులు అందిస్తున్న'హోప్'ఫౌండేషన్ సభ్యులు

బాధిత కుటుంబానికి నిత్యావసరాల అందజేత

ప్రజాశక్తి-అయినవిల్లి

మృతుని కుటుంబానికి హోప్ హెల్పింగ్ ఫౌండేషన్ నిత్యావసరాలను బుధవారం అందజేసింది. అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామం రాయివారిపేటకు చెందిన గూనపాటి వెంకటేశ్వరరావు(36) కొద్దిరోజుల క్రితం ఆకస్మికంగా మతి చెందారు. ఆ కుటుంబానికి స్థానిక స్వామి వివేకానంద సేవా సమితి, 4వ వార్డు సభ్యులు, జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు అయిన గనిశెట్టి బాబీ మాస్టారు అభ్యర్థన మేరకు ఉప్పలగుప్తం మండలం చెందిన హోప్ హెల్పింగ్ ఫౌండేషన్ అధినేత అయిన కాలిశెట్టి శ్రీనివా సుమారు రూ.1500 విలువైన నిత్యావసరాలను సంస్థ తరపున అందజేశారు.

కుష్టు రోగుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి -కపిలేశ్వరపురం

కుష్టురోగులపై ప్రభుత్వం ఉదాసీనత విడనాడి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని పోరాట సమితి జిల్లా నాయకులు సూరంపూడి సత్యనారాయణ, మహాజన సోషలిస్ట్ పార్టీ రాష్ట్ర నాయకులు దూళి జయరాజు అన్నారు. బుధవారం మండలంలోని అంగర పిహెచ్సి వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి 35 కేజీల రేషన్ బియ్యం ఇవ్వాలని అన్నారు. కుష్టు రోగులకు ఇస్తున్న పింఛను రూ.10 వేలకు పెంచాలని, తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జయరాజు

ఫిష్ మార్ట్ తొలగింపుపై నిరసన

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలో వానపల్లి సత్యమాంబ నగర్ అగ్నికుల క్షత్రియులు నిరసన దీక్ష బుధవారం చేపట్టారు. మంగళవారం కాలువ గట్టునా అనుకుని ఉన్న ఫిష్ మార్ట్ ను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు తొలగించడంపై రాష్ట్ర మత్యకార సంక్షమ సమితి కార్యదర్శి మస్కపల్లి త్రిమూర్తులు మాట్లాడారు.. స్థానిక శాసన సభ్యుల సహకారంతో ఫిష్ మార్ట్కి సంబంధించి రుణాలు మంజూరు చేసి. వారే అక్కడ నిర్మించాలని సూచించి, మరలా అధికారపార్టీ నాయకుల అండదండలతో వారే ధ్వంసం చేయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. తమ సామాజికవర్గం పట్ల స్థానిక ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి వైఖరి మార్చుకోకపోతే త్వరలో కొత్తపేట నియోజకవర్గం మత్స్యకార నాయకుల భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ అగ్నికుల క్షత్రియుల సంఘం నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని నిరసన దీక్ష కార్యక్రమం చేపట్టారు.



మండపేటలో రక్తదాన శిబిరం

నేరాలు ఘోరాలు



పట్టుబడ్డ రేషన్ బియ్యం లారీతో అధికారులు

రేషన్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - ఆలమూరు

తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరం నుంచి కాకినాడ వైపు రేషన్ బియ్యం లోడుతో వెళుతున్న లారీని ఆలమూరు మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డులోని ఎస్.మలుపు దాటిన తరువాత స్పెషల్ బ్రాంచ్ అధికారులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పి సిహెచ్.సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని జిల్లా పౌరసరఫరాలశాఖకు అప్పగించారు. దీంతో ఎంఎస్ఒ టి.సుబ్బరాజు ఆ బియ్యాన్ని రేషన్ బియ్యంగా నిర్ధారించారు. దీంతో తూకం వేసిన 910 బస్తాల బియ్యాన్ని మండపేట ఎఫ్‌సిఐ గోదాముకు తరలించారు. ఆ లారీలో సుమారు రూ. 19.20 లక్షలు విలువైన దాదాపు 23 టన్నుల రేషన్ బియ్యంగా అధికారులు నిర్ధారించారు.

లారీ సీజ్.. డ్రైవర్ అరెస్ట్

రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న లారీని ఆలమూరు పోలీసులు సీజ్ చేసి డ్రైవర్ బత్తుల ధనరాజును అరెస్ట్ చేశారు. అక్రమ బియ్యం రవాణా సూత్రదారులపై ఆరా తీస్తున్నారు. ఈమేరకు స్థానిక ఎస్ఐ ఎస్.శివ ప్రసాద్ కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ఘటనాస్థలంలో బాధితుడు

స్క్రూడ్రైవర్‌తో దాడి - వ్యక్తి మృతి

ప్రజాశక్తి-మండపేట

వేములపల్లి గ్రామ శివారు దూకుడుమెట్ట వద్ద ఒక వ్యక్తి మరొక వ్యక్తిపై స్క్రూ డ్రైవర్ తో దాడి చేశాడు. ఈ దాడిలో అతడు మృతి చెందాడు. బుధవారం రూరల్ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజానగరం మండలం తుంగపాడుకు చెందిన బండి శివ (42)పై అదే గ్రామానికి చెందిన హరీష్ ఇద్దరు కలిసి మంగళవారం అర్ధరాత్రి ఒంటిగంట వరకు వేములపల్లి శివారులో మద్యం తాగారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య పాత గొడవలు ఘర్షణకు దారి తీసి శివపై హరీష్ స్క్రూ డ్రైవర్ తో దాడి చేసి, అతని తలలో స్క్రూ డ్రైవర్ గుచ్చి అక్కడ నుంచి పరారయ్యాడు. బుధవారం ఉదయం కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతున్న శివను చూసిన స్థానికులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి బాలచంద్రారెడ్డి, సిఐ శివ గణేష్, ఎస్ఐ శివకష్ణ పరిశీలించి అతనిని 108 సహాయంతో రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించగా అక్కడికి చేరుకునే సమీపంలోనే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఎస్ఐ శివకష్ణ కేసు నమోదు చేయగా సిఐ శివ గణేష్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు కోసం గాలిస్తున్నామని పోలీసులు తెలిపారు.

నిందితుల అరెస్టు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో నగర్ శివారులోనగర శివారులో గంజాయి విక్రయిస్తున్న ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేసి 7 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్ కష్ణ భగవాన్ తెలిపారు. బుధవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ఎస్పి ఆదేశాల మేరకు నగరంలో విస్తత దాడులు నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా నగరంలో వెంకటేశ్వర నగర్ శివారు ముద్దుల లక్ష్మి గోడౌన్ వద్ద కొందరు వ్యక్తులు గంజాయి కలిగి ఉన్నట్లు అందిన సమాచారం ప్రకారం దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అరెస్టు చేశామన్నారు. వీరిపై త్రీ టౌన్ లో డిసి షీట్ ఓపెన్ చేశామని పోలీసులు తెలిపారు.నగరంలో ఎటువంటి గంజాయి మాదక ద్రవ్యాలు అమ్ముతున్నట్లు తెలిసిన సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

దాడి చేసిన వారిపై కేసు

ప్రజాశక్తి-గండేపల్లి

గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామంలో చేతబడి చేస్తున్నాడంటూ వ్యక్తిపై దాడి చేయడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. దీనిపై పోలీసుల వివరాల మేరకు ఈనెల 2న నీలాద్రి పేట గ్రామ శివారు వైఎస్ఆర్ కాలనీలో ఉంటున్న పసగొడుగుల చినబాబురావు చేతబడి చేస్తున్నాడనే ఉద్దేశంతో అతని తమ్ముడు పసుగొడుగుల శ్రీనువాసు మరి కొంతమంది అతని ఇంటికి దౌర్జన్యంగా వెళ్లి అతనిపై దాడి చేసి గాయపరిచారు. అతను వైద్య నిమిత్తం కాకినాడ వెళ్లి వైద్యం చేయించుకుని బుధవారం అతను ఇచ్చిన ఫిర్యాదు మేరకు గండేపల్లి ఎస్ఐ వై.గణేష్ కుమార్ కేసు నమోదు చేశారు. సంఘటన స్థలాన్ని జగ్గంపేట బి.సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ వై. గణేష్ కుమార్ పరిశీలించి ఆ ఇంటి చుట్టుపక్కల కాలనీలో నివసించే వారికి మూఢనమ్మకాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు.


మతిస్థిమితం లేని మహిళను కాపాడిన కానిస్టేబుల్

ప్రజాశక్తి- ధవళేశ్వరం

మతిస్థిమితం లేని మహిళ సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో గోదావరిలో పడిపోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న బ్లుకోట్ కానిస్టేబుల్ %ూజ% 1210 డి.శ్రీనివాస్ ఆమె గోదావరిలో పడిపోయినట్లు తెలియగానే వెంటనే అక్కడకు వెళ్ళి అక్కడ ఉన్న వారి సహాయంతో ఆమెను రక్షించి, ఆమె యొక్క వివరాలు అడిగి, ఆమె పేరు అయినవిల్లి.రాజేశ్వరి, భర్త శ్రీహరి, 30 సం.లు, కుతుకులూరు అని తెలియడంతో, సదరు విషయం ఆమె తాలూకా వారికి తెలియపరచగా వారు వచ్చిన తర్వాత ఆమెను వారికి అప్పగించారు. ఆమెకు మతిస్థిమితం లేనట్లు తెలిసింది. ఆమెను కాపాడిన కానిస్టేబుల్ ను అధికారులు అభినందించినారు.

'అశోక' విలాపం ఇప్పుడెందుకు..?

ఎంపీ మార్గాని భరత్ రామ్



మీడియాతో మాట్లాడుతున్న ఎంపి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

'మీరు అధికారంలో ఉన్నారు.. కేంద్ర మంత్రిగా పనిచేశారు.. అప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకించలేకపోయారు..ఇన్నాళ్ళ తరువాత నిద్రలేచి నిందలు వేస్తారా అశోక్ గజపతి రాజు గారూ..' అంటూ వైసిపి చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ ప్రశ్నించారు. బుధవారం రాజమండ్రి నగరంలోని శ్రీ వేంకటేశ్వర ఆనం కళా కేంద్రం వద్ద మీడియా అడిగిన పలు ప్రశ్నలకు ఎంపీ భరత్ సమాధానాలు ఇచ్చారు. వైసిపి ఎంపీల పనితీరు బాగోలేదని అశోక్ గజపతి రాజు చేసిన వ్యాఖ్యలను ఎంపీ భరత్ దష్టికి పలువురు విలేకరులు తీసుకువచ్చారు. దీనిపై ఘాటుగానే ఎంపీ భరత్ స్పందించారు. ఆనాడు ఎన్‌డిఎ ప్రభుత్వంలో అశోక గజపతి రాజు కేంద్ర మంత్రి కదా.. కేబినెట్‌లో ప్రత్యేక హోదా ఇవ్వం..స్పెషల్ ప్యాకేజీ ఇస్తాం అన్నప్పుడు ఈ మంత్రి గారు నిద్రపోయారా అని ప్రశ్నించారు. ఆ ముంపు మండలాలు ఇస్తేనే సిఎంగా ప్రమాణం చేస్తానన్న చంద్రబాబు ఆనాడు ఎపికి ప్రత్యేక హోదా ఇస్తేనే సిఎంగా ప్రమాణం, సంతకం చేస్తానంటే అప్పుడే వచ్చేది కదా' అన్నారు. టిడిపి చంద్రబాబు వల్ల ఈ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. ఆనాడే ప్రత్యేక హోదా ఇవ్వకుంటే ఎన్‌డిఎ నుండి బయటకు వస్తే.. రాష్ట్రానికి ఈ ఖర్మ ఉండేది కాదన్నారు. తాము అప్పటి టిడిపి ఎంపీల్లా సన్నాయి నొక్కులు నొక్కడం లేదని, అవకాశం వచ్చినప్పుడల్లా కేంద్ర ప్రభుత్వాన్ని మొహమాటం లేకుండా నిలదీస్తూనే ఉన్నామన్నారు.
'ఉత్తర ప్రగల్భాలు పలుకుతున్న ఉత్తర కుమారుడు లోకేష్ నీ భాష ఏంటో, నీ బాధ ఏంటో మాకు సరే..నీ కూడా తిరిగే వారికే అర్థం కాదు' న్నారు. యువగళమా అది గందరగోళమో అర్థం కావడం లేదన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు సాయం



బాధితులకు సాయం అందిస్తున్న ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - పెదపూడి

అగ్ని ప్రమాద బాధితులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి అన్నారు. పెదపూడి గ్రామంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో రెండు బాధిత కుటుంబాలను ఎంఎల్‌ఎ బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా వర్తించే అన్ని సౌకర్యాలు, పథకాలు వెంటనే అందించడానికి కృషి చేస్తానన్నారు. అనంతరం వైసిపి నాయకులు సమకూర్చిన రూ.20వేల నగదు, 50 కేజీల బియ్యం, ప్రభుత్వ పరంగా మరో 30 కేజీల బియ్యాన్ని ఎంఎల్‌ఎ బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి, జెడ్‌పిటిసి సభ్యురాలు పేపకాయల వెంకటలక్ష్మి, ఎంపిటిసి సభ్యుడు సమ్మంగి దుర్గాప్రసాద్, బిసి సెల్ మండల కన్వీనర్ పప్పు సింహాచలం, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరి వాసు, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, గ్రామ కన్వీనర్ మీసాల నాగరాజు. పాల్గొన్నారు.



ఉల్లి కషాయం తయారు చేస్తున్న సిబ్బంది

పంట తెగుళ్లకు ఉల్లి కషాయం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

వరి పంటల నాశించే క్రిమి కీటకాలను, తెగుళ్లను నివారించడంలో ఉల్లి కషాయం సంజీవినిలా పని చేస్తుందని ప్రకతి వ్యవసాయం మాస్టర్ ట్రైనర్ మజ్జి నాగేశ్వరావు అన్నారు. ఏలేశ్వరం శివారు అప్పన్నపాలెం రైతుల ఆధ్వర్యంలో 500 లీటర్ల ఉల్లి కషాయాన్ని ప్రయోగాత్మకంగా తయారు చేశారు. వార్డు కౌన్సిలర్ బ్యాంగిల్ వెంకటరమణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మహిళలు రైతులు ఉల్లి కషాయం తయారీలో శిక్షణ పొందారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ దాళ్వా పంటలకు అధికంగా తెగుళ్ల వచ్చే అవకాశం ఉందని, తక్కువ ధరకు రైతులు ఉల్లి కషాయాన్ని తయారుచేసి వినియోగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది ముదర ఏసుబాబు, ఎస్.సత్యవేణి, కొండేటి రాజారత్నం, బుగత అరుణ, నాగలక్ష్మి ఉన్నారు.

కల్వరి చర్చిలో పలువురికి వైద్య సేవలు



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కట్టమూరు పుంతలోని కల్వరి మిరాకిల్ చర్చిలో బుధవారం క్రాప్స్ అధ్యక్షులు డాక్టర్ లంక పురుషోత్తం దాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. కిరణ్ కంటి ఆసుపత్రి వైద్యులు, వైద్య సిబ్బంది ఉచితంగా వైద్య పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో కళ్లజోళ్లు ఏర్పాటుకు 23 మందిని, కంటి ఆపరేషన్లు చేసేందుకు 16 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో క్రాప్స్ సెక్రటరీ ఎం.సుధాకర్, వైస్ ప్రెసిడెంట్ జి.సత్యానందం, జిల్లా జాయింట్ సెక్రటరీ డాక్టర్ సిబిఐ.సుకుమార్, కోశాధికారి కె.రాజారావు, మేరీ రాజకుమారి, కంటి వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు ట్రై సైకిల్ అందజేత

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

స్థానిక 41వ డివిజన్ కోటిలింగాల పేటకు చెందిన టిడిపి కార్యకర్త శోభన బాబుకు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున బుధవారం ట్రైసైకిల్ అందచేశారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో శోభన్‌బాబు తన కాలు కోల్పోయారు. స్థానిక టిడిపి నాయకుల ద్వారా విషయం తెలుసుకుని వాసు స్పందించి తమ భవాని చారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రై సైకిల్ అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు తాము, తమ తెలుగుదేశం పార్టీ ఇలాగే అండగా నిలుస్తామన్నారు.

యానాం వార్తలు

నేడు పుదుచ్చేరి బడ్జెట్ సమావేశాలు

ప్రజాశక్తి - యానాం

కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో అసెంబ్లీ వార్షిక బడ్జెట్ సమావేశాలు గురువారం లెఫ్టినెంట్ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ ప్రసంగంతో ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు 2023-24 ఆర్థిక సంవత్సరానికి రూ.11,600 కోట్లకు కేంద్ర ఆర్థిక శాఖ ఆమోదం తెలిపింది. ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు స్థానిక ఎంఎల్‌ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ హాజరు కానున్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న ఆర్ఎఐ

హెల్తీ ఉమెన్-హెల్తీ ఇండియా ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోలో హెల్తీ ఉమెన్ హెల్తీ ఇండియా సైకిల్ ర్యాలీని బుధవారం నిర్వహించారు. ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి ముఖ్య అతిథిగా పాల్గొని జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు, స్టాఫ్ నర్సు, ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు తదితరులు పాల్గొన్నారు.

యానాంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక చిల్డ్రన్స్ ఆడిటోరియంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సభకు ప్రాంతీయ పరిపాలన అధికారి మునిస్వామి అధ్యక్షత వహించి మాట్లాడారు. మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించే విధంగా కషి చేయాలని కోరారు. ఈ సభలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ప్రగతిని సాధించాలన్నారు. పుదుచ్చేరి ఎన్‌డిఎ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, ప్రభుత్వం నుండి ఎలాంటి పథకాలు పొందని కుటుంబంలో 21 నుంచి 51 మధ్య వయసుగల మహిళలకు రూ.1000 ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రంగస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ అధికారి రెయ్యా శ్రీనివాస్, ఎస్పి రఘునాయగన్ తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - యానాం

యానాం పరిధిలో స్థానిక బాలయోగి వారధి వద్ద వెలసిన దొడ్డి గంగమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఆలయ ధర్మకర్తలు కోన రామచంద్రరావు భవానీ దేవి, సూరిబాబు సత్య చంద్రావతి దంపతులు బుధవారం శంకుస్థాపన చేశారు. ప్రముఖ వాస్తు సిద్ధాంతి పెద్దింశెట్టి రామస్వామి, కోన అప్పారావు మాస్టారు ఆధ్వర్యంలో కోణంబట్ల శ్రీరామచంద్రమూర్తి శర్మ, సాయి సతీష్ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యానాం కాపు సంఘం ప్రెసిడెంట్ కాటంశెట్టి వెంకట రామమూర్తి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోన వివిహెచ్ సత్యనారాయణ (కొండబాబు), కవల గణపతిరావు, గొర్రెల శ్రీనివాస్, కోన సుబ్బారావు, వేగేశ్న భాస్కర్ రాజు పాల్గొన్నారు.

శిథిలావస్థకు తుల్యభాగ వంతెన



ప్రమాదకరంగా ఉన్న తుల్యభాగ వంతెన

ప్రజాశక్తి-మండపేట

తాపేశ్వరం శివారు పేకేటిపాకల తుల్యభాగ మేజర్ డ్రెయిన్‌పై ఉన్న వంతెన శిథిలావస్థకు చేరుకోవడంతో ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. కాలువ అవతల గట్టున పశువుల ముకాములు ఉన్నాయని దీంతో నిత్యం రైతులు, పశుపోషకులు, కూలీలు ఈ వంతనపై రాకపోకలు సాగిస్తుంటామన్నారు. అంతేకాకుండా పశువులకు అనారోగ్యం, టీకాలు తదితర వాటి కోసం ఈ వంతుని మీదుగానే గ్రామం, తాపేశ్వరంలోని పశువైద్యశాలకు తీసుకు వెళ్లాల్సి ఉంటుందని వారు చెబుతున్నారు. ఈ వంతెన శిథిలావస్థకు చేరుకోవడం, రెండు వైపులా రక్షణ గోడలు లేకపోవడంతో మూగజీవాలతో పాటు, ప్రజలు తరచూ ప్రమాదాల గురవుతున్నారని వారు చెబుతున్నారు.

ఇటీవల కాలంలో ఈ వంతెన నుంచి జారిపడి రెండు గేదెలు మృతి చెందాయని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా గత కొద్ది రోజుల క్రితం పశువుల పాక దగ్ధం కావడంతో గేదె కాలిపోయిందని దానికి వైద్యం చేయించేందుకు తీసుకెళ్లిన ప్రైవేటు వైద్యులు ఈ వంతెన మీద నుండి జారిపోడి గాయాల పాలు అయ్యాడని పశు పోషకుడు చెబుతున్నాడు. ఇప్పటికైనా శిథిలావస్థ వంతెన చెంతనే నూతన వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.

సోమిరెడ్డి మృతికి గన్ని సంతాపం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఉషా ఆగ్రో ఏజన్సీస్ అధినేత కర్రి సోమిరెడ్డి మృతికి గుడా మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ సంతాపం వ్యక్తం చేశారు. సోమిరెడ్డి గన్నికి చిన్ననాటి స్నేహితుడు. సోమిరెడ్డి నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చదువుకునే రోజుల్లో వారి స్నేహాన్ని జ్ఞాపకం చేసుకుంటూ దిగ్భ్రాంతికి లోనయ్యారు. ఎప్పుడు కనబడినా ఆప్యాయంగా పలకరించే స్నేహితుడు ఇక లేడన్న వార్త నమ్మలేకపోతున్నానని గన్ని ఆవేదన వ్యక్తం చేశారు. గన్ని వెంట గంగరాజు డెయిరీ అధినేత నిమ్మలపూడి గోవింద్, గన్ని స్నేహితుడు ఎన్‌సివిఎన్.ఆచారి ఉన్నారు.

జనసేన ఆధ్వర్యంలో సాయం



సాయం అందిస్తున్న సువర్ణరాజు

ప్రజాశక్తి-నల్లజర్ల

ఇటీవల జరిగిన అగ్నిప్రమాదంలో నిర్వాసితులైన అల్లే గణేష్ కుటుంబానికి జనసేన గోపాలపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణ రాజు ఆధ్వర్యంలో రూ.10వేల నగదు, 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ దేవరపల్లి మండల నాయకులు కాట్నం గణేష్, పొలిమాటి నాని, నల్లజర్ల నాయకులు చోడసాని బాపిరాజు, రుద్ర శ్రీను, ఉన్నమట్ల రామకృష్ణ, పిల్లి కాంతారావు, ఉన్నమట్ల వెంకటేశ్వరరావు, అయ్యవరం గ్రామ జేనసేన నాయకులు శివకృష్ణ, కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షునిగా వరప్రసాద్



వరప్రసాద్‌ను సన్మానించిన సంఘ నాయకులు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

అమలాపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులుగా ఎన్నికైన బోణం సత్య వరప్రసాద్ ని బుధవారం ఆయన స్వగ్రహం వద్ద విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వరద సత్తిబాబు, అనుపోజు భగవాన్,మానేపల్లి ప్రకాష్, కర్రీ నారాయణరావు, రాజు బ్రదర్స్, కొసనా చిన్న, వరద రవి, పెదపాటి సత్తిబాబు, ఎం. మణికంఠ, వరద శీను, తమిరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహలతో హోలీ

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

కపిలేశ్వరపురం మండలంలోని పలు గ్రామాల్లో హోలి పండుగను బుధవారం ఆనందోత్సహాలతో ఘనంగా జరుపుకున్నారు .ఈ సందర్భంగా చిన్నా, పెద్దా తారతమ్యం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. చిన్నారులు రంగురంగులతో నీళ్లు చల్లుతూ కేరింతల కొట్టారు. హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటు ఆనందాలు పంచుకున్నారు.